RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


సంపుటి - 02 సంచిక - 44 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 17 నవంబర్ 2024

# దేశం కోసం మోదీతో కలిసి

## తప్పు చేయలే!అందుకే ధైర్యంగా నిలబడ్డాను

- ఏ కేసు లేకున్నా గత సర్కారు అరెస్టు చేసింది
- ఏపీలో మేం గెలుస్తామని ముందే ఊహించా
- సోషల్ సైకోలకు అడ్డుకట్ట వేయాల్సిందే
- లేదంటే భవిష్యత్తులో చాలా నష్టం
- దేశం కోసం మోదీతో కలిసి పనిచేస్తున్నాం
- సంకీర్ణంలో చిన్నచిన్న సమస్యలు మామూలే
- హిందూస్థాన్ టైమ్స్ సదస్సులో చంద్రబాబు

గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి కేసు లేకున్నా, ఏ తప్పూ చేయకున్నా తనను అరెస్టు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తప్పు చేయలేదన్న ధైర్యంతోనే బలంగా నిలబడ్డానన్నారు. గత ఎన్నికల్లో ఏపీలో కూటమి గెలుస్తుందని నూటికి నూరు శాతం ముందే ఊహించానని అన్నారు. ఓట్లు చీలిపోకూడదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చారని, ఆ తర్వాత బీజేపీ కూడా కూటమిలో చేరిందని చెప్పారు. దేశ భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు.



న్యూఢిల్లీ, నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి :
మోదీ హయాంలో భారతదేశం అగ్రరాజ్యంగా మారి తీరుతుందన్నారు. శనివారం ఢిల్లీలో హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తల్లి, చెల్లిపై ఆ పార్టీ నాయకులే సోషల్ మీడియాలో అత్యంత దారుణంగా, వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో తీరని నష్టం జరుగుతుందన్నారు. హిందూస్థాన్ టైమ్స్ నేషనల్ పొలిటికల్ ఎడిటర్ సునేత్రా చౌదరి అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానాలివి.

### జైలు జీవితం మనల్ని మార్చేస్తుందని చాలామంది అంటారు. మీరేమంటారు?

చంద్రబాబు: నా జీవిత కాలంలో మర్యాదల్ని, పద్ధతులను పాటించాను. చాలా క్రమశిక్షణతో ఉన్నా. ఎవరూ నన్ను వేలె త్తి చూపలేదు. కానీ, గత ప్రభుత్వంలో ఎలాంటి కేసు లేకుండా నన్ను అరెస్టు చేశారు. నా జీవితంలో ఇలాంటిది జరగకూడదని నేనెంత జాగ్రత్తగా ఉన్నా జరిగింది. నేను తప్పు చేయలేదు. అందుకే పూర్తి విశ్వాసంతో నిలబడ్డాను. 53 రోజుల జైలు జీవితాన్ని అదే ధైర్యంతో, విశ్వాసంతో గడిపాను. ఆంధ్రప్రదేశ్ లోనే కాదు 80 దేశాల్లో నాకు మద్దతుగా జనం రోడ్లపై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు నాకు అండగా నిలిచారు. దీంతో మరింత శక్తి పుంజుకున్నా.

మిగతా 2లో

## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

నేడు నారావారిపల్లెకు పార్థివదేహం. మధ్యాహ్నం అంత్యక్రియలు





2లో

## తొలిసారిగా స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతున్న ఇస్రో....!

త్వరలోనే ఫాల్కన్-9 రాకెట్ ద్వారా జీశాట్-ఎన్2 ఉపగ్రహ ప్రయోగం

జీశాట్-ఎన్2 బరువు 4,700 కిలోలు

2లో




# సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వాలు రావాలి

మహారాష్ట్ర నుంచి విచ్ఛిన్నకర శక్తులను తరిమికొట్టండి

దేశ సమగ్రాభివృద్ధిలో మహారాష్ట్ర పాత్ర కీలకం ● అభివృద్ధికి మహాయుతి గెలుపు ఆవశ్యం ● ఓట్లు అడగడానికే రాలేదు..

న్యాయం కోసం నిలబడాలని వచ్చా


మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కల్యాణ్




మహారాష్ట్ర/ అమరావతి, నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి :
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. తాను మరాఠీలో ప్రసంగిస్తానని, ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని కోరారు. ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర... మరాఠా ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు అంటూ కొనసాగించారు. మిగతాది 2లో...

# టిడ్కో రుణాలు తీరుస్తాం..

- టిడ్కో ఇళ్ల లోన్లు ఒక నెల వాయిదా వేసాం
- హడ్కో నుంచీ రుణం ప్రభుత్వమే తీసుకుంటుంది
- టిడ్కో ఇళ్లపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు



అమరావతి, నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి.. అయితే, టిడ్కో ఇళ్ల అంశంపై సభలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్ల లోన్లు ఒక నెల వాయిదా వేయాలని బ్యాంకులకు లేఖ రాశామని తెలిపారు.. హడ్కో నుంచీ రుణం ప్రభుత్వమే తీసుకుని టిడ్కో రుణాలు తీరుస్తాం అని వెల్లడించారు. లబ్ధిదారులను మార్చేయడం, డీడీలు కట్టించుకుని బ్యాంకులో వేయలేదు అన్నదానిపై దర్యాప్తు జరిపిస్తారని స్పష్టం చేశారు.. పూర్తయిన ఇళ్లకు ముందుగా సౌకర్యాలు ఇస్తాం అన్నారు.. 2018-19 లో నిర్ణయించిన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్లు కేటాయిస్తాం అని వెల్లడించారు మంత్రి నారాయణ. ఇక, అసెంబ్లీలో కీలక తీర్మానం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.. 2024-25 సంవత్సరానికి ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధుల కేటాయంపుపై అసెంబ్లీలో నోట్ ఆన్ డిమాండ్స్ ప్రవేశపెట్టారు మంత్రి నిమ్మల రామానాయుడు.. భారీ, మధ్య తరహా ప్రాజెక్ట్ లకు 15,513 కోట్ల రూపాయలు కేటాయింపు కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు నిమ్మల.. అలాగే చిన్న నీటి తరహా ప్రాజెక్టులకు 1,227 కోట్ల రూపాయల నిధులు కేటాయంపు కోరుతూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు.. ఇక, టిడ్కో ఇళ్ళ నిర్మాణాలపై శాసన సభలో చర్చ కొనసాగుతోంది.. మరోవైపు.. జలవనరులు శాఖ మంత్రి రామానాయుడుతో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు.. రాయచోటి నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు.. శ్రీనివాసపురం, అడవిపల్లె రిజర్వాయర్ బ్యాలెన్స్ పనులు పూర్తికి 156 కోట్లు మంజూరు చేయాలని కోరారు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. కాగా,

మిగతా 2లో

## హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

ఇటీవల తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూరి

ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

పరారీలో కస్తూరి

చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం

2లో



## రాష్ట్ర జీఎస్టీపై సర్ ఛార్జ్ విధించే వెసులుబాటు కల్పించండి

- వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ అతలాకుతలం
- నగరాన్ని ఆదుకునేందుకు సహకరించండి
- తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ చార్జీకి అనుమతించండి
- నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చండి
- రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించండి
- నిర్మల సీతారామన్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- పన్నులు, ఇమ్మిగ్రేషన్, సింగపూర్ సహకారంపై చర్చ

2లో



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# స్వామి మా కడుపులు మాడుతున్నాయి..

## మమ్ములను కనుకరించండి.!

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 16: మహానంది దేవస్థానంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగులు అధికారులను వేడుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం. సెప్టెంబర్ మాసం నుంచి నేటి వరకు కూడా మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న దాదాపు 75 మంది ఏజెన్సీ సిబ్బంది జీతాలు చెల్లించలేదని తెలుస్తుంది. అదిగో చూద్దాం.. ఇదిగో చూద్దాం అంటూ రెండున్నర నెలలు పూర్తి కావస్తున్న చుక్కలు చూపిస్తూ ఉన్నారే తప్ప కిందిస్థాయి సిబ్బందికి ఎలాగో అలాగా జీతాలు చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపి కడుపులు మాడకుండా ఏమి చేద్దాం, ఎలా చేద్దాం అనే ప్రస్తావనే లేకుండా కళ్ళు మూసుకొని ,గుడ్లు అప్పగించి చూస్తున్నారు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా సెప్టెంబర్ నుంచి నేటి వరకు సిబ్బందితో నిరంతరం విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని కానీ జీతాలు చెల్లించే విషయంలో మాత్రం మీనమేసాలు లెక్కించడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నల



వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తుంది. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఆది ,సోమ వారాలతో పాటు పౌర్ణమి సందర్భంగా కూడా అనేకమంది భక్తులకు మహానంది దేవస్థానం ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిందని అందులో పలువు ఏజెన్సీ సిబ్బంది తమ విధులను నిర్వహించి భక్తుల కడుపు నింపారు. కానీ రెండున్నర నెలలు పూర్తి కావస్తున్నా తమ కుటుంబ సభ్యుల అన్నార్తి తీర్చలేక పోతున్నామని వాపోతున్నారు. దసరా పోయింది, దీపావళి పోయింది, కార్తీక మాసం కూడా పోతుంది అయినా మాకు జీతాలు అందించాల్సిన ఆలోచన ఆలయ అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు. వారు మాత్రం దసరా ,దీపావళి , కార్తీక మాసం అన్ని పండగలు, పర్వదినాలు సంపూర్ణంగా జరుపుకోవచ్చు, కానీ మేము మాత్రం అన్ని పండగలు వారి దయా దక్షిణాలతో మాడే కడుపులతో అసంపూర్ణంగా జరుపుకోవాల ఇది ఎక్కడి న్యాయం. గతంలో పర్మినెంట్ ఉద్యోగుల కంటే ముందే ఏజెన్సీ ఉద్యోగులకు జీతాలు చెల్లించే వారిని ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు తారు మారు అయిందో ఎవరి నిర్లక్ష్య కారణంగానో ఏజెన్సీ సిబ్బందికి జీతాలు అందడం లేదో ఆలయ అధికారులు బహిర్గతపరిచి న్యాయం చేయాలని వెంటనే జీతాలు చెల్లించి ఏజెన్సీ సిబ్బందిలో వెలుగులు నింపాలని కోరుతున్నారు. మరి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు, అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది.

# దేశం కోసం మోదీతో కలిసి

(మొదటి పేజి తరువాయి)

జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మాకు తోడ్పడింది. గత ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓట్లు చీలిపోకూడదని ముందుకు వచ్చారు. ఆ తర్వాత బీజేపీ కూడా చేరింది. మూడు పార్టీలు చేరడం వల్ల ప్రజలకు విశ్వాసం పెరిగింది. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు శాతంతో మేము విజయం సాధించాం. ప్రజలు చాలా తెలివైనవారు. అన్నీ గమనిస్తారు. సరైన సమయంలో తీర్పు ప్రకటిస్తారు. ఏపీలో అదే జరిగింది.

### బీజేపీ240 సీట్లకే పరిమితమవుతుందని ఊహించారా?

బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని మేము అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ గురించి మాకు పూర్తి స్పష్టత ఉన్నది. ఏకపక్ష ఎన్నికలు జరుగుతాయని అందరూ ఊహించారు.

### పవన్ కల్యాణ్ కొంత విమర్శనాత్మకంగా మాట్లాడుతున్నట్లుంది! సంకీర్ణ ధర్మం అంటే ఏమిటి?

చంద్రబాబు: ఒక కుటుంబంలో ఎప్పుడూ ఇలాంటివి ఉంటాయి. ఒకరు మరొకరిని ఎలా గౌరవించుకుంటారన్నది ముఖ్యం. రాజకీయాల్లో కూడా ఇవే సూత్రాలు వర్తిస్తాయి. కొన్నిసార్లు కొందరు వేరుగా స్పందిస్తారు. ఏదో ఒక సమాచారం ఆధారంగా మాట్లాడతారు. కానీ మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. అదే మేము చేస్తున్నాం.

### తమిళనాడు సీఎం స్టాలిన్‌లాగే మీరు కూడా మరింతమంది పిల్లలను కనాలని పిలుపునిచ్చారు. దక్షిణాదిన ఎంత మంది పిల్లలుండాలి?

చంద్రబాబు: గతంలో నేను బ్రేక్ సైలెన్స్-టాక్ ఎబౌట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్-టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. యూరప్ దేశాలతో పాటు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువై పోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలలో ఈ సమస్య ప్రారంభమైంది. 1950లో ఫెర్టిలిటీ రేటు 5.6-6 వరకు ఉండేది. ఇప్పుడు 1.6 మాత్రమే. ఇది ఇంకా తగ్గితే జపాన్, చైనా మాదిరి మన దగ్గర సమస్య మొదలవుతుంది. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌ను ప్రమోట్ చేయాలనుకుంటున్నాను. అలా చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు.

### ఎన్డీయే 3.0 ప్రభుత్వ ప్రత్యేకత ఏమిటి?

చంద్రబాబు: ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే హయాంలో భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. గత పదేళ్లుగా ఆయన భారత్ ప్రాధాన్యం పెంచారు. 2047 కల్లా వికసిత్ భారత్ ఏర్పడాలని మోదీ కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మొదటి లేదా రెండో స్థానాన్ని సాధించగలదనే పూర్తి విశ్వాసం నాకుంది. ఇప్పటికే భారత్ మూడో స్థానాన్ని సాధించడం ఖాయమైంది.

# సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వాలు రావాలి

(మొదటి పేజి తరువాయి)

తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, శివాజీ మహరాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు. “గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం



విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు” అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు.ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.

# తొలిసారిగా స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతున్న ఇస్రో....!

గత కొన్నేళ్లలో అంతరిక్ష రంగంలో ఎంతో పురోగతి సాధించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో... ఆశ్చర్యకరంగా ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ద్వారా ఓ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపాలని నిర్ణయించింది. ఇతర దేశాలకు చెందిన శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపిస్తూ భారీగా ఆర్జిస్తున్న ఇస్రో... ఇప్పుడు స్పేస్ ఎక్స్ ద్వారా తన శాటిలైట్ ను రోదసిలోకి పంపించడం వెనుక బలమైన కారణమే ఉంది. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను తన బాహుబలి రాకెట్ మార్క్-3 ద్వారా రోదసిలోకి పంపిస్తోంది. అయితే మార్క్-3 రాకెట్ 4,000 కిలోల బరువున్న శాటిలైట్లను మాత్రమే భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదు. ఇస్రో రూపొందించిన తాజా కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-ఎన్2 (%+ూూ-చీ%2) బరువు 4,700 కిలోలు. ఈ కారణంతోనే ఇస్రో స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతోంది. స్పేస్ ఎక్స్ కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ త్వరలోనే జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. స్పేస్ ఎక్స్ కు చెందిన రాకెట్ ను ఉపయోగించుకుని ఇస్రో చేపడుతున్న మొదటి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదే. కాగా, జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా... విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించడానికి వీలుపడుతుంది. అంతేకాదు, భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ విస్తరణ సాధ్యపడుతుంది.

## హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

హైదరాబాద్ నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి :
తమిళనాడులో స్థిరపడిన తెలుగు ప్రజలపై తీవ్ర విమర్శలు చేసిన సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు నేడు హైదరాబాదులో అరెస్ట్ చేశారు. 300 ఏళ్ల కిందట తమిళనాడు రాజుల అంతఃపురాల్లో స్త్రీలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు ప్రజలు ఇప్పుడు తమదే తమిళ జాతి అని చెప్పుకుంటున్నారని కస్తూరి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దాంతో కస్తూరిపై తమిళనాడులో పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. కస్తూరి క్షమాపణలు చెప్పినప్పటికీ తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిలో ఆగ్రహజ్వాలలు చల్లారలేదు. అటు, కస్తూరి ముందస్తు బెయిల్ పిటిషన్ ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది.
ఈ నేపథ్యంలో, పరారీలో ఉన్న కస్తూరిని హైదరాబాదులోని నార్సింగిలో చెన్నై ఎగ్మోర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ ఆమె కోసం చెన్నై నుంచి ప్రత్యేక పోలీసు బృందం హైదరాబాద్ వచ్చింది. కస్తూరిని అరెస్ట్ చేసిన అనంతరం ఆమెను చెన్నై తరలిస్తున్నారు.

# చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

హైదరాబాద్ నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి :
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు నేడు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా . అనారోగ్యంతో బాధపడుతున్నారు.. దీంతో హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. ఈరోజు ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. దీంతో కొద్దిసేపటి క్రితం ఆయన మరణించారు. నారా రామ్మూర్తినాయుడు 1952లో నారా కర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించారు. రామ్మూర్తి నాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు హీరో రోహిత్ కాగా.. మరొకరు నారా గిరీష్. రామ్మూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత అనారోగ్య కారణాల దృష్ట్యా రాజకీయాలకు దూరమై ఇంటికే పరిమితమయ్యారు రామ్మూర్తి నాయుడు.కాగా, మరణించిన సమయంలో రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా రోహిత్ , చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ అక్కడే ఉన్నారు. నేటి ఉదయమే తన చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి విషమించిందన్న సమాచారంతో ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్ని అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఏపీ అసెంబ్లీ నుంచి హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఆయన విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.. అనంతరం అయన అక్కడ నుంచే నేరుగా ఎఐజి హాస్పటల్ కు వెళ్లారు. ప్రస్తుతం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడ నుంచి ఆయన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి నేడు వెళ్లవలసి ఉంది.. సోదరుడి మరణ వార్త తెలియడంతో అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని ఢిల్లీ నేరుగా విమ్షానంలో హైదరాబాద్ కు చంద్రబాబు బయలుదేరనున్నారు.

# టిడ్కో రుణాలు తీరుస్తాం..

(మొదటి పేజి తరువాయి)

ఈ రోజు శాసన సభ సమావేశాలు ప్రారంభం కాగానే సభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.. ఏపీ శాసనసభ మాజీ సభ్యులు కెంబూరి రామ్మోహనరావు, పాలపర్తి డేవిడ్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, అడుసుమిల్లి జయప్రకాష్, శ్రీమతి మాగుంట పార్వతమ్మ మరియు శ్రీ రెడ్డి సత్యనారాయణ మరియు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాప తీర్మానం పెట్టారు.. మృతులకు సంతాపంగా రెండు నిముషాల మౌనం పాటించింది శాసన సభ..

# రాష్ట్ర జీఎస్టీపై సర్ ఛార్జ్ విధించే వెసులుబాటు కల్పించండి

అమరావతి, నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి : :
రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు బిజి బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయాలని కోరారు. అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ఎయిర్‌పోర్టు నుంచి అధికారిక నివాసానికి చేరుకున్నారు. తొలుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో దాదాపు 45 నిమిషాల సేపు సమావేశమయ్యారు. వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ నగరాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర జీఎస్టీపై తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ ఛార్జ్‌ని విధించే వెసులుబాటు కల్పించాలని కోరారు. అలాగే కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నదుల అనుసంధానం గురించి చర్చ జరిగింది. గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చాలని భావిస్తున్నామన్నారు. ఇది ఏపీకి ముఖ్యమైన అంశంగా చెప్పుకొచ్చిన సీఎం, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నదుల అనుసంధానం విషయంలో యూపీ, ఎంపీ రాష్ట్రాల(కెన్-బెట్వా రివర్ లింకింగ్) మాదిరిగా ఏపీకి సాయం చేయాలని కోరారు. దీంతో కరువు పీడిత ప్రకాశం, రాయలసీమ ప్రాంతాలకు త్రాగు, సాగు నీరు అందించవచ్చని సీతారామన్‌కు వివరించారు.నదుల అనుసంధానం సాయంపై సానుకూలంగా స్పందించిన ఆర్థికమంత్రి, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆమె సూచించారు. కొన్ని నీటిపారుదల ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నామని వాటికి నిధులు సహాయం చేయాలని చెప్పుకొచ్చారు.
విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సీఎం చంద్రబాబు అరగంటకు పైగానే భేటీ అయ్యారు. అమెరికాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు, తీసుకోనున్న పాలసీలు, భారత ఆర్థిక రంగంపై ప్రభావం గురించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. ఏపీ నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి వెళ్తుండడంతో వారిపై అమెరికా నూతన ప్రభుత్వ విధానాల ప్రభావంపై ఆయనతో చర్చించారు. విదేశాలకు వెళ్లే సమయంలో ఏపీ విద్యార్థులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. దీనికితోడు అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన వినతిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. దేశ ఆర్థిక రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న ఏపీ, మరింత త్వరితగతిన అభివృద్ధి సాధించడానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ సహకారాలను అందించాలని విన్నవించారు.

# ప్రతి పేదోడికి కూడు, గూడు లక్ష్యంగానే టీడీపీ పాలన

### ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

అమరావతి, నవంబర్ 16 ఆంధ్ర ప్రగతి : తెలుగుదేశం పార్టీ ప్రతి పేదవాడికి కూడు, గూడు, నీడ ఉండాలనే లక్ష్యంతో పనిచేసిందని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. టిడ్కో ఇళ్లపై అసెంబ్లీలో లఘు చర్చ జరిగింది. ఈ విషయంపై ఆంజనేయులు కీలక విషయాలు తెలిపారు. 7 లక్షలు ఇళ్లను గతంలో ఎన్డీఏ ప్రభుత్వం శాంక్షన్



చేశారని అన్నారు. మొదటి దశలో 4 లక్షల 54 వేల ఇళ్లకు టెండర్‌లు పిలిచారని గుర్తుచేశారు. 2019 ప్రారంభానికి 3 లక్షల 13 వేల 832 ఇల్లు 90 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. ఒక్క రూపాయికి ఇల్లు ఇస్తామని జగన్ మోసం చేశారని విమర్శించారు. ఏడాదికి 5 లక్షలు ఇల్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఐదేళ్లలో 25 వేల ఇల్లు అన్నారని.. అయితే పట్టించుకోలేదని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డికు ప్యాలెస్‌లు కావాలని అన్నారు. బెంగళూరు, హైదారాబాద్, రుషికొండలో వాటిని కట్టారని చెప్పారు. రూ.430 కోట్లు ఖర్చు చేసి రుషికొండ ప్యాలెస్ కట్టారన్నారు. పేదవాడికి ఒక సెంట్ ఇల్లు అని, జగనన్న కాలనీ అన్నారని...అందులోనూ అక్రమాలు జరిగాయని తెలిపారు. ఎన్డీఏ మళ్లీ వచ్చి ఉంటే ఈ లక్షలాది ఇల్లు పూర్తి అయ్యేవని అన్నారు. ఇల్లు రాకపోగా పేదలకు బ్యాంక్‌ల నుంచి వాయిదాలు కట్టమని నోటీసులు వచ్చాయని అన్నారు. టిడ్కో ఇళ్ల కోసం రూ. 17 కోట్లు వడ్డీ చెల్లించారని... పేదవాడి డిపాజిట్లు చెల్లించలేదని అన్నారు. ఈ ఇళ్లను కూడా పేద వాళ్లకు కాకుండా వాళ్ల ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చారని చెప్పారు. 90 శాతం ఇల్లు పూర్తి అయినవి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని మండిపడ్డారు. వినుకొండలో 1200 ఇల్లు ప్రారంభిస్తే వాటిలో ఒకటి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కోకొల్లలుగా ఉన్నాయన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 నవంబర్ 2024

# మొక్కజొన్న పంటకోత ప్రయోగాలను పర్యవేక్షించిన ముఖ్య ప్రణాళిక అధికారి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 16:
శనివారం శ్రీ జే.వేణుగోపాల్ ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) నంద్యాల జూపాడుబంగ్లా మండలం లో మండ్లెం గ్రామం మరియు తంగడంచ గ్రామాలలో పర్యటించి మొక్కజొన్న పంటకోత ప్రయోగాలను పరిశీలించారు మండ్లెం గ్రామంలో 5X5 మీటర్ల ప్లాటులో 28.770 కేజీ.గ్రాములు, అలాగే తంగడంచ గ్రామంలో 5X5 మీటర్ల ప్లాటులో 15.660 కేజీ.గ్రాములు దిగుబడి వచ్చినట్లు ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) తెలిపారు. క్షేత్రస్థాయి అనంతరం తహశీల్దార్ కార్యాలయం సందర్శించి రెవెన్యూ వర్షమాపక కేంద్రం ను తనిఖీ చేసి, కార్యాలయం లో గణాంక శాఖకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు..వీరి వెంట తాసిల్దారు, ఉప తాసిల్దారు, మండల సహాయ గణాంకాధికారి ఏ.హనుమంతు, పంటల బీమా ఏజెంట్ అజ్మతుల్లా మండ్లెం వీఆర్ఓ ఈశ్వరయ్య , వీహెచ్ఏ బాలీశ్వర్, తంగడంచ వీఆర్ఓ రహీం , వీహెచ్ఏ వెంకటేష్ మరియు రెండు గ్రామాల వీఆర్ఏ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన
## కనోయింగ్ కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల జిల్లా కనోయింగ్ , కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ సహకారంతో నంద్యాల చిన్న చెరువు నందు రాష్ట్ర స్థాయి కనోయింగ్ కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుండి సుమారు 130 మంది క్రీడాకారులు ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, రామకృష్ణ విద్యాసంస్థలు అదినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఐఎంఎ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ డా. మధుసూదన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు నంద్యాలలో జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ క్రీడను నంద్యాలలో ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ, క్రీడా మంత్రికి తమ తరఫున వినతిపత్రం అందజేస్తామన్నారు. ఎఎస్పీ యుగంధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రీడలపై మక్కువ పెరిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీలు అదివారంతో ముగియబోతున్నాయని నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహమ్మద్ రఫి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అపర్ణ తెలిపారు.

# తలసేమియా బాధితులకు సహాయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16: చైతన్య కళాభారతి నంద్యాల వారి సౌజన్యంతో మరియు ఎం గురి దమ్ చారిటబుల్ ట్రస్ట్ యూకే వారి ఆర్థిక సహకారంతో నంద్యాల జిల్లాలో ఉన్న 40 మంది తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు శనివారం వారికి పోషక విలువలు కలిగి ఉన్న ఆహార ధాన్యములను అందించడము జరిగినది ఈ కార్యక్రమము ఎస్బిఐ కాలనీ రామాలయం నందు చైతన్య కళాభారతి అధ్యక్షుడు వాస గిరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగినది.తల సేమియా వ్యాధి అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి ఎముక మూలుగ లో హిమోగ్లోబిన్ ఉండే రక్త కణాలు ఉత్పత్తి నిలిచిపోవడం వలన ఈ వ్యాధి రావడం జరుగుచున్నది దాదాపుగా మనదేశంలో మూడు కోట్ల 50 లక్షల మంది చిన్నారులు ఈ వ్యాధి బారిన పడినట్లు గణాంకలలో చెప్పడం జరుగుతుంది.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి.
## - బజరంగ్ దళ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
అయోధ్యకర సేవలో ఆనాడు బలిదానమైనటువంటి కొఠారి సోదరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం బజరంగదళ్ దధీచి రక్తదాన శిబిరం పేరిట రక్తదాన శిబిరాలని నిర్వహిస్తుంది.

అందులో భాగంగా నంద్యాల విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం భగీరథ సదన్ లో నంద్యాల బ్లడ్ సెంటర్ వారి సహకారంతో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ లతోపాటు 26 మంది రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బచ్చు సంతోష్, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వర రెడ్డి , రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ కమ్మయ్య , నగర అధ్యక్షులు బాబు, వెంకటసుబ్బయ్య , జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి , రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన బ్లడ్ అచ్చు , మనోహర్ , శ్రీకాంత్ , మోహన్ కిరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ నందు సేఫ్ ఇండియా కార్యక్రమం నిర్వహణ.
## -రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని చామకాల్వ వద్ద గల శ్రీ చైతన్య స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, చైతన్య విద్యాసంస్థల ఏ.జి.ఎం సురేష్ , ఆర్.ఐ కోటయ్య ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఈజ్ కమ్యూనిటీ కన్సర్ అనే నినాదంతో రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమం నందు పోలీస్ అధికారులచే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన జరిగే పరిణామాలపై అవగాహన కల్పించడంతోపాటు క్రింది తెలిపిన ట్రాఫిక్ నిబంధనలు మీరు పాటిస్తూ మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో చామకాలువ నుండి మున్సిపల్ ఆఫీస్



వరకు స్పీడ్ థ్రిల్ బట్ ఇట్ కిల్స్, సేఫ్టీ ఫస్ట్ స్పీడ్ నెక్స్ట్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి వాహనదారులకు సేఫ్ డ్రైవింగ్ చేయాలని, మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు అనగా 18 సంవత్సరాలలోపు వారు డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడప రాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,ఓవర్ లోడుతో వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలతో పాటు డ్రైవింగ్



లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేస్తూ గులాబీ పువ్వులు ఇస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల ఏ.జి.ఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య, ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి ,బాబు చౌదరి, ఫీబి రిబ్కా, ప్రసాద్ ఖలీల్ తదితరులు మరియువిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలను కాళ్లు అరిగేలా తిప్పుతున్న ఎమ్మార్వో

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల పట్టణంలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయానికి సంత కాల కోసం అప్లికేషన్లు తీసుకొని వస్తున్న వారికి చుక్కలు చూపుతున్న నంద్యాల మండల తహసిల్దార్ అని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ ప్రజలు చుట్టు ప్రక్కల ప్రజలు చిన్నచిన్న సమస్యలపై వారు ఉన్న వార్డులలో అప్లికేషన్లపై వీఆర్వోలతో సంతకం చేయించుకుని తహసీల్దార్ కార్యాలయం కు వస్తే అక్కడ ఆర్ ఐ ఎమ్మార్వో సంతకాలు చేయరు అక్కడ పెట్టి పోండి అని నెలల కొద్ది జరపడం జరుగుతుంది. ముఖ్యంగా మాదిగలపై ఎమ్మార్వో కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే మాదిగలు వారి తాత ముత్తాతల కాలం నాటి నుండి శుభాలకు అశుభాలకు తప్పెట కొడుతూ జీవనం సాగిస్తూ ఉంటారు. అటువంటి వారికి ప్రభుత్వం డబ్బు కళాకారునిగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుంది. దానికి వారు ఉండే ఏరియాలలో వీఆర్వో తో సంతకం చేయించుకుని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఆర్ ఐ తో ఎమ్మార్వో తో సంతకం చేయించుకుని కలెక్టర్ కార్యాలయంలో ఇస్తే వారు పది రోజులలో ఇంటికి గుర్తింపు కార్డులు పంపుతారు. అలా గుర్తింపు కార్డులను కావాల్సిన వారు ఉండే ఏరియాలో విఆర్ఓ తో సైన్ చేపించుకొని ఆర్ ఐ ఎమ్మార్వో దగ్గరకు పోతే వెనక్కి



తిరిగి పంపుతున్నారు ఆర్ ఐ ని అడిగితే ఎమ్మార్వో ని అడిగి రండి పెడతా అని వెనక్కి పంపుతున్నారు ఎమ్మార్వో దగ్గరకు పోతే మరలా వీఆర్వో కి వెరిఫై కోసం పంపుతున్నారు. ఇలా ఒక గుర్తింపు కార్డు కోసమే ఎమ్మార్వో కార్యాలయం దగ్గర పని కాక పోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు.కనుక కలెక్టర్ ఆర్డీవో నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జరుగుతున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణ ప్రజలను కలుపుకొని ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.

# వి వో ఏ వెంకటరామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వివోఎ ల సంఘం జిల్లా కమిటీ

ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 16:
డోన్ మండలం కొత్త బురుజు గ్రామానికి చెందిన వివోఎ వెంకటరామిరెడ్డి కుటుంబాన్ని వివోఎ ల సంఘం జిల్లా కమిటీ పరామర్శించింది.జిల్లా అధ్యక్షులు సోమన్న,కోశాధికారి వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,వివోఎ సంఘం బేతంచర్ల మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు శుక్రవారం రాత్రి కొత్త బురుజు గ్రామానికి వెళ్లి వెంకటరామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటరామిరెడ్డి మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.గత 28 సంవత్సరాలకు పైగా వివోఎ గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డి కి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారిన పొదుపు ఏపీఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మల వేధింపులు తారా స్థాయికి చేరినట్లు రాజీనామా చేయాలంటూ నిత్యం వేధింపులకు గురి చేసినట్లు అయితే గ్రామైక్య సంఘం సమావేశం ఏర్పాటు చేయండి సభ్యులు వ్యతిరేకిస్తే



రాజీనామా చేస్తానని వెంకటరామిరెడ్డి నెత్తి నోరు మొత్తుకున్నా అధికారులు వినేవారు కాదని పైగా వెంకటరామిరెడ్డిని వివోఎ గా తొలగించామని గ్రామంలో దండోరా వేయించడమే గాక బలవంతంగా రికార్డులు స్వాధీనం చేసుకొని గ్రామంలో మా కుటుంబాన్ని అవమానాల పాలు చేయడంతో అవమానాలను భరించలేక మానసిక ఆందోళనకు,తీవ్ర మనస్థాపానికి గురి అయిన ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఆయన మరణానికి ఏపిఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మ కారణమని కుటుంబ సభ్యులు తెలిపినట్లు వారు అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీకి తొత్తులుగా మారిన డోన్ ప్రాజెక్టు వెలుగు అధికారులు ఏపిఎం,సీసీలు వెంకటరామిరెడ్డి తో పాటు ఇంకా కొంతమంది వివోఎ లను ఇదే విధంగా తొలగించి ఎన్నో సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతున్న వారి కుటుంబాలను వీధులపాలు చేశారని నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన వివోఎ లను వెంటనే విధులలోకి తీసుకోవాలని నిబంధనలను అతిక్రమించి వెంకటరామిరెడ్డి మరణానికి కారణమైన ఏపిఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మ లను వెంటనే సస్పెండ్ చేసి వారిపై విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,అదే విధంగా వెంకటరామిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో ఇవ్వాలి
## -అంగన్వాడి మినీ వర్కర్స్ కు మెయిన్ వర్కర్స్ తో సమానంగా వేతనాలు ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 16:
అంగన్వాడీ మినీ వర్కర్ల మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని అంగన్వాడి మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా జరిగింది. ఈ ధర్నాలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వి. యేసు రత్నం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి శేబారాణి ఎం నిర్మల మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు చేస్తున్న అంగన్వాడీ మినీ వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తున్నాయి. మెయిన్ వర్కర్ పని హెల్పర్ల పనిమినీ వర్కర్ మాత్రమే చేస్తున్నారు దీనివల్ల పని భారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మినీ వర్కులను మెయిన్ వర్కర్లుగా మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో8637 మినీ సెంటర్లు నంద్యాల జిల్లాలో 43 మినీ సెంటర్లో పనిచేస్తున్నారు. పెరుగుతున్న యాప్ల భారంతో ఆన్లైన్ వర్క్ చేయడం రికార్డులు రాయడం అన్ని పనులు మినీ వర్క్



చేస్తున్నారు సిఐటియు పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని ఆదేశాలు ఇచ్చారు. పంజాబ్ మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్స్ గా మార్పు చేశారు. మన రాష్ట్రంలో కూడా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని గత మూడు సంవత్సరాలగా పోరాటం చేస్తూ వస్తున్నాము. మెయిన్ సెంటర్లుగా మారుస్తామని అధికారులు ప్రభుత్వం హామీ ఇచ్చారు. గత డిసెంబర్ నెలలో జరిగిన 42 రోజుల సమ్మె సందర్భంగా మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తూ జీవో ఇస్తామని వాగ్దానం చేశారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సమ్మె సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ కు మినీ వర్కర్స్ కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న కూటమి ప్రభుత్వం ఐదు నెలలు కావస్తున్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**1.అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో ఇవ్వాలి**
**2. మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి**
**3. మినీ వర్కర్లకు వేసవి సెలవులు ఇవ్వాలి**
**4. గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులలో ప్రమోషన్లలో మినీ వర్కర్లకు అవకాశం కల్పించాలి**
**5. 42 సమ్మె మినిట్స్ కాపీని అమలు చేయాలి**
**6. సర్వీసులో ఉండి చనిపోయిన వారందరికీ మట్టి ఖర్చుల కింద 20 వేల రూపాయలు ఇవ్వాలి**
**7. రాజకీయ జోక్యం లేకుండా చూడాలి.**

ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఓ రామ్ నాయక్ ఏవో రవికుమార్ ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకులు సరస్వతి రవణమ్మ సునీత శ్రీదేవి రేణుక లక్ష్మీదేవి మరియు మినీ వర్కర్లు వెంకటలక్ష్మి మూగమ్మ మల్లేశ్వరి బాయ్ అంకమ్మ భాగ్యమ్మ రాధాబాయి దరగమ్మ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన చట్టం రాయలసీమకు కల్పించిన హక్కులను గౌరవించండి

**-హైకోర్టు కర్నూలు లో ఏర్పాటు చేయండి.**
**-పాలన వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమలో ఏర్పాటు చేసిన కార్యాలయాల తరలింపును నిలుపుదల చేయండి.**
**-రాయలసీమ సాగునీటి రంగానికి బడ్జెట్ లో 42 శాతం నిధులు కేటాయించండి.**
**-రాయలసీమ హక్కుల దినోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
రాయలసీమ హక్కుల పత్రమైన శ్రీబాగ్ ఒడంబడిక జరిగి సరిగ్గా 87 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఒప్పంద పత్రంలోని కీలక అంశాలైన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో ప్రథమ ప్రాధాన్యత, పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాజధాని, హైకోర్టులాంటి హామీలను నేటికీ ఏర్పాటు చేయకపోవడం పట్ల రాయలసీమ సాగునీటి రంగంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడటమే గాకుండా పాలనా వికేంద్రీకరణలో కూడా రాయలసీమ ప్రాంతం వివక్షతకు గురవుతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.
ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల పట్ల వివక్షతకు వ్యతిరేకంగానే ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనదనీ, రాయలసీమకు తెలుగు రాష్ట్రంలో పాలన, అభివృద్ధి, వికేంద్రీకరణలో ప్రాధాన్యత హామీ శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా కల్పించడం వలననే తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు సహకారం అందించారని ఆయన గుర్తు చేసారు.
రాయలసీమకు హక్కులను కల్పిస్తూ "శ్రీ బాగ్ ఒడంబడిక" నవంబర్ 16, 1937 న రూపొందించిన సందర్భంగా లాయర్ కృష్ణారెడ్డి అధ్యక్ష్యతన శనివారం నంద్యాల పట్టణంలోని భగీరథ సమావేశ మందిరంలో రాయలసీమ హక్కుల దినోత్సవాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది.
ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ...
భారత రాజ్యాంగం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కూడా రాయలసీమకు హక్కులను కల్పించినప్పటికీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ హక్కుల అమలు దిశగా అడుగులు వేయడంలో విఫలమయ్యాయనీ, తద్వారా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వెనుకకు నెట్టివేయబడిందని విమర్శించారు.ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను చేపడుతామని అంటూనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులలో తీవ్ర వివక్షతను చూపడం వలన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో హక్కులు ఉన్న నీటిని కూడా వినియోగించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు.స్వర్గ లోకంలో ఉన్న గంగను భూలోకానికి తేవడంలో భగీరథుడు విజయం సాధించారనీ, బొజ్జా దశరథరామిరెడ్డి కూడా మన నీటి హక్కుల కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారనీ ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మనము కూడా ఒక్కో భగీరథుడిలాగా తయారై మన నీటిని మనం సాధించుకోవాలని ఈ భగీరథ సమావేశ మందిరం నుంచి రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రజలకు విజ్ఞప్తి చేస్తోందని అన్నారు.
ఆంద్రాబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ..రాయలసీమ సాంప్రదాయక వనరులైన చెరువుల నిర్మాణం, నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యం వలన రాయలసీమ జల సంరక్షణలో విఫలమయిందనీ, రాయలసీమ సాగునీటి రంగానికి మొక్కుబడిగా అరకొర నిధులు కేటాయిస్తూ గోదావరి - పెన్నా నదుల అనుసంధానం చేపడుతామంటూ రాయలసీమను ఆశల పల్లకీలలో ఊరేగిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి రంగాన్ని చక్కదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 శాతం భూభాగం వున్న రాయలసీమకు రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లాయర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..
రాయలసీమ సమగ్రాభివృద్ది కొరకై రాయలసీమ సాగునీటి సాధన సమితి బొజ్జా దశరథరామిరెడ్డి నాయకత్వంలోని గత పన్నెండు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందనీ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బాగ్ ఒడంబడికను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి, ఎం.సి . కొండారెడ్డి తదితరులు మాట్లాడుతూ..రాయలసీమలో ఏర్పాటు చేయాల్సిన హైకోర్టు గురించి మాట్లాడని పాలకులు పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమలో ఏర్పాటు అయిన హ్యూమన్ రైట్స్ కమీషన్, లోకాయుక్త, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, కొప్పర్తిలో ఏర్పాటు అయిన శిక్షణ కేంద్రాన్ని అమరావతికి తరలించడానికి చట్టాలు రూపొందించే ప్రక్రియను చేపట్టడం గర్హనీయమని ఆందోళన వ్యక్తం చేసారు.తెలుగు ప్రజల పట్ల వివక్షతకు వ్యతిరేకంగా ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయి తెలుగు రాష్ట్రం ఏర్పడిన చారిత్రక అంశాన్ని గుర్తు చేసుకున్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన పసుపు వర్ణ ఆక్టివిటీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల నందు పసుపు కలర్ ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పసుపు వర్ణము దుస్తులు ధరించి పసుపు కలర్ వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా పసుపువర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పసుపు వర్ణం శుభానికి సూచన అని తాజాదనానికి సంతోషానికి పాజిటివిటీగా,క్లారిటీగా శక్తివంతంగా, ఉత్సాహవంతంగా, నీతికి, నిజాయితీకి సూచకమని తెలిపారు. ఈ కలర్ ఆహార పదార్థాలు పిల్లలను ఎంతో ఆకర్షించడం ,చిన్నపిల్లల పడక గదిలో కూడా పిల్లలకి పాజిటివ్ తరంగాలను పడేలా పసుపు రంగు కలర్ గోడలకు పూస్తారు. ఇంత విశిష్టత కలిగిన పసుపు వర్ణం రోజున జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపాల్ మాధవీలత విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**-గ్రంథాలయ అధికారి కె సుజాత.**





ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల నవంబర్16:
మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయం లో శనివారం ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించు కోవడం జరిగిందని గ్రంథాలయ అధికారి కే సుజాత అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన శ్రీ గాడిచర్ల. హరిసర్వోత్తమ రావు, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, పోతూరు నాగభూషణం ల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. గ్రంథాలయ ఉద్యమం కారుల గురించి గుర్తుచేసు కున్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి కే సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు గంద్రాలయాలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని విద్యార్థులకు, పాఠకులకు తెలియజేశారు. అనంతరం నలుగురు విద్యార్థులు సభ్యత్వం తీసుకోవడం జరిగింది అని అన్నారు.

# తుఫాన్ బీభత్సం... రైతుల కళ్ళల్లో కన్నీళ్లు..!

**-వందల ఎకరాల్లో నేలకు ఒరిగిన వరి పంట. -ఆందోళనలో రైతన్న.**
**-నష్టపరిహారం అందించాలంటూ ఉన్న రైతులు.**





ఆంధ్రప్రగతి రుద్రవరం నవంబర్ 16:
ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి ఏడాది రైతులు ఏదో ఒక రూపంలో తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరుకాలం కష్టించి శ్రమించి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయంలో భారీ వర్షాలు, తుపానుల బీభత్సం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు నేల పాలు అవుతున్నాయి. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న తుఫాను కారణంగా మండలంలోని పలు గ్రామాలలో మొక్కజొన్న, వరి పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. రుద్రవరం మండలంలోని నరసాపురం, తిప్పారెడ్డిపల్లె, ఆలమూరు, చిత్రేనిపల్లి, హరి నగరం, ముకుందాపురం, తిప్పారెడ్డిపల్లి, టి లింగం దిన్నె, రుద్రవరం, ఆర్ నాగులవరం, అప్పనపల్లి, పెద్ద కంబలూరు, చిన్న కంబలూరు, శ్రీరంగాపురం, ఎల్లా వత్తుల, బీరవోలు, చందలూరు, మందలూరు, తదితర గ్రామాలలో ఖరీఫ్ లో ముందస్తుగా సాగుచేసిన వరి పంట పూర్తిగా పండి కోత దశ లో ఉండగా గత మూడు రోజుల నుంచి తుఫాను కారణంగా వీస్తున్న గాలి వర్షాలకు పూర్తిగా నేలకు ఒరిగింది. నరసాపురం గ్రామానికి చెందిన గుర్రంపెద్ద పక్కిరయ్య దాదాపు 10, ఎకరాలలో ఎకరాకు రూ 40 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం తుఫాను కారణంగా 10 ఎకరాలలో సాగుచేసిన వరి పంట పూర్తిగా నేలకు ఒరగడంతో వరి పంట పూర్తిగా దెబ్బతినింది. ఎకరాకు 30 నుంచి 40 బస్తాల దాకా దిగుబడి వస్తుందని పంట పండి ఇంటికి చేరే సమయంలో ఇలా తుఫాను, గాలి కారణంగా వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంటకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితకు స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం.



ఆంధ్ర ప్రగతి డోన్/
నంద్యాల జిల్లా నవంబర్ 16:
డోన్ పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కవి రాజహంస బిరుదాంకితులైన తోగట సురేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది డోన్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సందర్బంగా స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు సురేష్ బాబుని వారు పని చేసే పాఠశాలలో విద్యార్థుల మధ్యన శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ కాలనీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, సురేష్, మోహన్ గౌడ్, నారాయణ స్వామి, బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో మట్కా నియంత్రనే లక్షంగా ముమ్మర తనిఖీలు.!

**-06 మంది అరెస్ట్, 92 మట్కా చీటీలు మరియు -2,65,317/-రూపాయల నగదు స్వాదీనం.**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 16:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా,జూదం మొదలగునవి నియంత్రించుటకు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిదిలోని రేవనూరు,శిరివెళ్ల పోలీసు స్టేషన్ ల పరిదులలో కింద కనపరచిన ముద్దాయిలు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయు చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు సదరు పోలీసు అదికారులైన శిరివెళ్ల ఇన్స్పెక్టర్ యస్.వంశీధర్,సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ కుమార్,రేవనూరు సబ్ ఇన్స్పెక్టర్ బి.భూపాలుడు మరియు వారి సిబ్బంది సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కాకు సంబందించిన 92 చీటీలను మరియు 2,65,317/- రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాదీనం చేసుకోవడమైనది.
1).ఈడిగ సురేష్ గౌడ్, వయస్సు 38 సం.,లు, తండ్రి వెంకటసుబ్బయ్య, కాలనీ, రేవనూరు గ్రామము, కోవెలకుంట్ల మండలం, నంద్యాల జిల్లా
2).కర్రెద్దుల హుసేన్ బాషా, తండ్రి అబ్దుల్ ఖాదర్, వయస్సు 44 సం.,లు, కోవెలకుంట్ల గ్రామము %ఁ% మండలము, నంద్యాల జిల్లా
3).అయ్యల చిన్న యాకోబు ,తండ్రి ఎజికేల్ ,వయస్సు 55 సం .,లు గోవిందపల్లి గ్రామం
4).కంచర్ల వెంకట రమణ.తండ్రి రామ చంద్రుడు ,వయస్సు 45 సం., లు గోవిందపల్లి గ్రామం
5).ఇరుగుదిండ్ల సురేశ్ తండ్రి శివుడు వయస్సు 32 సం., లు గోవిందపల్లి గ్రామం
6).గడ్డం జర్మియ,తండ్రి జయపాల్,వయస్సు 49 సం., లు గోవిందపల్లి గ్రామం
స్వాదినం చేసుకున్న నగదు
మట్కాకు సంబందించిన 92 చీటీలను
మరియు 2,65,317/-రూపాయల నగదు
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి కార్యక్రమాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# డిసెంబర్ 9న తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
గీత జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం 9-00 గంటల నుండి భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిరం అధ్యక్షులు పార్ధసారధికృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రస్వామి, తెలిపారు. 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై, ( ధ్యాన యోగం) 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, అదేవిధంగా భగవద్గీత18 అధ్యాయాలలోని 701 శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు, నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను శ్రీకృష్ణ మందిరం నందు ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ మందిరం కమిటీ కోశాధికారి జీనేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివశంకర్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, రామ్మోహన్ యాదవ్, కేశాపురం సుహాసిని, రాధాలక్ష్మీ, సూర్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరని తెలిపారు.